ఈ ప్రపంచంలో ఒక రకం మనుషులున్నారు. వారికి హఠాత్తుగా అనుకోకుండా పరిస్థితుల ప్రోద్బలం వల్ల ఏ గొప్ప బాధ్యతో నెత్తినపడితే, ఆ బాధ్యతా నిర్వహణలోనే తమ్ముతాము మర్చిపోయి ఆ బాధ్యతనీ, విధినీ సక్రమంగా నెరవేర్చడానికి తాపత్రయపడుతూ ఉంటారు. ఆ పనికి తామొక్కరే అర్హులమనీ, తాము గనుక లేకపోతే ఆ పని తల్లకిందులై పోతుందేమోననీ ఆదుర్దా పడుతూ ఉంటారు. ఈ కొత్త పని వల్ల తమకు కల్గే కష్టనష్టాలను కూడా లెక్క చేయకుండా, ఆ బాధ్యతా నిర్వహణలోనే నిమగ్నులయి ఉంటారు.



# గాలి చేపలు

## ఎ. ఆర్. కృష్ణ

సరిగ్గా ఇల్లాగే జరిగింది చిన్నమ్మ విషయంలో. ఆ రోజు సాయంకాలం నాల్గు గుర్రాల బండీలో చిన్నబాబు ప్రక్కన కూర్చోపెట్టుకుని చిన్నమ్మ షికారుకు బయలుదేరింది. తమకు వెనగ్గా ఇద్దరు అంగరక్షకులు నిలబడి ఉన్నారు. ముందు బండీవాడు జోరుగా బండిని తోల్తున్నాడు. బండీ పెద్ద బజారు వెంబడి పోతోంది. అప్పుడే ఆ సంఘటన జరిగింది. మామూలు సంఘటన కాదు. విచిత్రమైన సంఘటన! ఆ సంఘటనతో గతించిన చరిత్ర అంతా ఒక్కసారి చిన్నమ్మ కళ్ల ముందు మెరుపులా మెరిసింది.

చిన్నమ్మ పుట్టడం అయితే ఉత్తమ కులంలోనే పుట్టింది. కాని, దారిద్ర్యానికి కులబేధం లేదుగా. దానికి తోడు ఎనిమిది మాసాల పసిగుడ్డును ఆమెకే వదిలి చిన్నమ్మ భర్త అంత చిన్న వయస్సులోనే చనిపోయాడు. ఇక దారి లేక, ఇరవై ఐదో ఏట చిన్నమ్మ జమిందారు రామ్ప్రసాద్‌గారి దేవిడీలో పనికొప్పుకుంది. తను చేరినపుడు జమిందారుగారి చిన్నబాబుకు ఐదు నెలలు నిండలా! చిన్నబాబుకు పాలివ్వడం, నీళ్ల పోయడం, అన్నీ తానే చూసుకొనేది. రాణీగారయితే కని కూర్చుంది కాని, లాలనా పాలనా అన్నీ చిన్నమ్మే చేసేది.

చిన్నమ్మ తన ఎనిమిది నెల్ల కొడుకుని తమ్ముడు రామయ్య దగ్గర వదలి, రోజూ ఒకసారి పోయి చూసి వస్తూ దినమంతా దేవిడీలోనే చిన్నబాబును కనిపెట్టుకుండేది. అసలు ఆ షరతుమీదే తానా పనిలో ప్రవేశింపగలిగింది. చిన్నబాబుకు దాది కావడంవల్ల తనకు తిండీ బట్టా లోటు లేదు. దేవిడీలోనూ ఉన్నంతలో గౌరవమూను. కాని అనుకోకుండా ఒక సంఘటన జరిగింది. తాను చేరి ఏడాదయినా పూర్తికాక మునుపే రాణీ హఠాత్తుగా వాతం కమ్మి కొన్ని ఘడియలలో శాశ్వతంగా కళ్లు మూసింది. ఇలా అవుతుందని ఎవ్వరూ అనుకోలా. ముఖ్యంగా జమిందారుగారు తనకు లేక లేక పుట్టిన చిన్నబాబు పూర్తిగా కళ్ళు తెరవక ముందే మాతృవిహీనుడవుతాడని కలలో కూడా అనుకోలా. గాఢంగా ప్రేమించిన రాణీ వియోగం జమిందారుని బాధాతప్తుణ్ణి చేయడమే గాక ఇంకో ప్రక్క యువరాజును పెంచి పెద్ద చేసే సమస్య ఆయన్ని కలవరపెడ్తోంది. ఆయనకేం ధన ధన్యాలు లేక కాదు. చిన్నబాబుకు ఎప్పుడైనా తల్లి లేదని తెలిస్తే ఎంత విచారపడ్తాడో, ఆ సున్నితహృదయం ఎంత తపిస్తుందో ఊహించుకోలేక పోతున్నాడు. తన జీవిత శేషమంతా శాంతిమయంగా గడుపుతూ తన ఏకైక పుత్రుణ్ణి పెద్దవాణ్ణి చెయ్యడమే ప్రధానం అనుకున్నాడు. దానికి తగిన కట్టుబాట్లు చేయాలనుకుని చిన్నమ్మను పిలచి అన్నాడు.

"చిన్నమ్మా! నీవు చేస్తున్న పని దాదివయినా, కన్నతల్లి కూడా నీ ముందు నిలవలేదు. నాకు తెలుసు నీకు చిన్న బాబంటే ఎంత ప్రేమో? నేను కోరేదల్లా నిన్నొక్కటే. చిన్న బాబుకు ఎప్పటికైనా తల్లిలేదని మాత్రం తెలియనీయబోకు- చిన్నబాబును పెద్దవాణ్ణి చేసే భారం నీది. నీ చేతుల్లో పెడుతున్నా చిన్నమ్మా" అని పసిపిల్లాడిలా బాధ పడ్డాడు. తానంత జమిందారు మామూలు దాది ముందు ఇంత దీనంగా అర్థించడం. ఆవేదనలో తనకేమీ ఆశ్చర్యం కలిగించ లేదు. పైగా, తన పుత్రుడికి మాతృత్వాన్ని నిర్వహించబో తున్న వ్యక్తి ముందు తన హృదయం విప్పి చెప్పానని సంతోషించాడు. జమిందారుగారి కళ్లలోని నీళ్ల చూడగానే చిన్నమ్మ కడుపు తరుక్కుపోయింది. పాపం ఆ మహారాజు ఎంతగా కుములుతున్నాడో భార్యా వియోగానికి. "బాబూ, నేనుండగా చిన్నబాబుకు మాతృలోపం కనబడనీయను" అని చిన్నమ్మ అనే దాకా జమిందారుగారు స్థిమితపడలా.

ఆ రోజు నుంచీ చిన్నమ్మ మారిపోయింది. స్వయంగా చిన్నమ్మ మారలేదు. పరిస్థితులు ఆమెలో మార్పులు తెచ్చాయి. జమిందారుగారి ఆజ్ఞ ప్రకారం దేవిడిలో అంతా 'చిన్నమ్మాజీ' అని పిలవడం మొదలు పెట్టారు. ఇంతవరకు దాదిగా వ్యవహరింపబడే చిన్నమ్మ యువరాజు మాతృత్వాన్ని పొందడంతో కొత్త హోదా, కొత్త బాధ్యతా నెత్తినబడింది. చేస్తున్న పనిలో ఎలాంటి మార్పు లేకపోయినా చిన్నమ్మ ఊహాపోహలలో అనుకోనంత మార్పు వచ్చింది. తన కన్న కొడుకుని రోజుకొకసారి చూస్తానికి కూడా చిన్నమ్మకి బొత్తిగా తీరడం లేదు. తను ఒక్క క్షణం చిన్నబాబుని వదిలితే కెవ్వుమని ఏడుపు లంకించుకొనేవాడు. పిల్లవాడి ఏడుపు చూస్తుంటే జమిందారుగారి కళ్లలోని నీళ్ల జ్ఞాపక మొచ్చేవి చిన్నమ్మకి. ఏం చేస్తుంది? తను చేసిన వాగ్దానం మెడ ఎత్తలేనంత బరువుగా మీద కూర్చుంది.

తన తమ్ముడు రామయ్య తూర్పుకు పోతున్నాడు. తన దేశానికి. ఇపుడు ఏమిటి చేయడం? కన్న కొడుకుతోపాటు తమ్ముడిని అనుసరించడమా? లేక, వహించిన భారాన్ని కొనసాగించి కృతకృత్యురాలు కావడమా? కన్నతల్లి ఎవరయినా కన్నకొడుకుని దూరదేశాల పాలు చేస్తుందా?... ఒక వంక కన్న కొడుకు, అర్భకుడు, అసహాయుడు- ఇంకొక ప్రక్క చిన్న బాబు, మాతృవిహీనుడు, జమిందారుగారి బాహ్యప్రాణం- తెగని పోరాటంతో మనస్సు వేసారి పోతోంది. తన కొడుక్కి తను ఒకతే తల్లి. చిన్నబాబుకి తాను పోతే, ఎందరో దొరుకుతారు తల్లులు- ధనం, దేవిడీ, నౌకర్లు, చాకర్లూ- అవన్నీ తన కొడుక్కేవీ?... తప్పదు, ఏమైనా సరే తన కొడుకుతో పోవాల్సిందే. కాని జమిందారుగారికిచ్చిన వాగ్దానం!... అంతా అయోమయంగా ఉంది. కన్ను పొడుచుకున్నా తెన్ను కనుపించని కారు చీకటి కళ్లముందు రెక్కలు విప్పుకు నాట్యమాడుతోంది. అంత అంధకారంలోనూ, జమిందారు కళ్లలోని ఆ నీటి బిందువులు తామరాకు మీద జలముత్యాల్లా మెరుస్తున్నాయి ... చిన్నమ్మ ఆగలేక పోయింది. ప్రపంచంలో ఎంత మంది బ్రతకటం లేదు, ఎంత మంది చావటం లేదు. తానూ మామూలుగా కొన్నాళ్ల బతికి, చావవలసిందేగా. మహారాజులిండ్లల్లో పుట్టడమే మహా అదృష్టం. ఆ అదృష్టం చిన్నబాబుకు దొరికింది. అటువంటి చిన్నబాబుకోసం తన మాతృత్వాన్ని దానం చేస్తే ఏం? త్యాగంలో కలిగే సుఖమూ, సంతోషము... పైగా చిన్నబాబు తను లేకపోతే ఒక క్షణం ఉండలేడు... చిక్కి శల్యమౌతుంటే చిన్నబాబుని చూసి జమిందారుగారు?... ఆయన కళ్లల్లో నీళ్లు... పసిపిల్లాడిలా తన్నర్థించాడే... చిన్నమ్మ

కొరడాతో- అబ్బా- ఆ తిరస్కారాన్ని వాడెల్లా సహిస్తాడు? తాను నిర్వహిస్తున్న ఆ జీవితపు చెంగాలలోని ఈ స్థా... ఎటువంటి దారుణ ఫలితాలకి దారితీస్తుందో, ఆ పరాభవంతో వాడేం పగసాధిస్తాడో- భగవంతుడా నీవే దిక్కు!

అదేపనిగా కిటికీలోంచి అనంతాకాశం వైపు చూస్తూ నిలబడింది. తోట మీదుగా ఎగురుతూ తీతువుపిట్ట అదే పనిగా అరుస్తోంది. ఆ అమావాస్య నాటి రాత్రి ఆమెకు కన్పించిందల్లా నిర్మలమైన ఆకాశమూ, దాన్నిండా పువ్వుల్లా నక్షత్రాలు. కొంతసేపటికి ఆమె దృష్టి విషయ పరిజ్ఞానం మీదికి పోయింది. ఆ ఆకాశంలో ఆ నక్షత్రాల దీపాల్ని ఎవరు వెలిగించారు? కటిక దరిద్రురాలయిన తనకీ యువరాజ మాతృత్వాన్ని ఎవరు ప్రసాదించారు? కోరినంత డబ్బు తమ్ముడికిస్తున్నా, కన్న కొడుకుని బజార్ల వెంబడి ఎవరు తిప్పుతున్నారు? మనం కేవలం నిమిత్తమాత్రులం. మనస్సు చిన్నబాబుకేసి పరుగెత్తింది. పుస్తకం గుండె మీద పెట్టుకుని, జ్యోతిలా వెలుగుతున్న దీపం పక్కన వుండగా నిద్ర పోతున్నాడు.

చిన్నమ్మ పుస్తకం తీసి దుప్పటి కప్పి తన గదిలోకి పోయింది. ఆలోచనా తరంగాలలోనే తెలియకుండా ఆమెను నిద్ర ఆవరించింది.

ఇన్నాళ్ళకు మళ్ళీ చనిపోయిన భర్త కనిపించాడు చిన్నమ్మకు. అదే స్వరంతో, అదే హెచ్చరికతో "చిన్నమ్మా, నే చెప్పలా- ఎగిరే చేపలు గాల్లో కాస్సేపే ఎగరగలవు. మళ్లా నీళ్లల్లోకి దుముకుతాయి. నా మీద విశ్వాసంతో నే కష్టగించిన పిల్లాడిని పోకిరీ చేశావ్. దిక్కులేనివాణ్ణి చేశావ్. శవాల వెంబడి అడుక్కుతినమన్నావ్" అన్నాడు భర్త. చిన్నమ్మ వణికిపోతోంది. తనదిగాని ప్రదేశంలో ఇంతవరకే చాలా దూరం చాలా కాలం గమించింది. ఆరోజు తను చూచిన దృశ్యం తన కన్నకొడుకు అలా బజార్ల వెంబడి అడుక్కు తినవలసిన గతీ "అమ్మా" అని పిలిచినందుకు కొరడా దెబ్బ తిన్న కొడుకు పరిస్థితికి కారణం ఎవరు?... తనే!... ఆ జారుడు మెట్ల మీద నుంచి తనను ఎత్తుకునిపోయి రక్షించమని, సాక్షాత్కరించిన భర్తను అర్థిస్తోంది చిన్నమ్మ...

ఏదో గబుక్కున దుమికిన శబ్దం చిన్నమ్మ చెవుల బడడంతో తటాలున లేచి చిన్నబాబు గదిలోకి చూచింది. గదిలో మూలగా ఎవరో, పీడలాగా చిన్నబాబువేపు నడుస్తున్నట్టు దూరంగా చూచి, గుర్తుపట్టి 'గోపీ' అని గొంతు చించుకొని అరచిన అరుపులో చిన్నబాబు ఉలిక్కిపడి లేవడం, గదిబయట కాపలా కాస్తున్న భటులు గోపీని బంధించడం ఒక క్షణంలో జరిగాయి.

అది చూచిన చిన్నమ్మ ఒక అడుగు ముందుకు వేయలేక పోయింది. ఆమె ఏదో అంటున్నది. కాని ఆమె మాటలు ఆమె గొంతుకలోనే కొట్టుకుంటున్నాయి. పుట్టిన తర్వాత ఇపుడు కొడుకుని గొంతెత్తి పిల్చింది. ఎందుకో అప్రయత్నంగా తన భర్త ముఖం మనసులో మెరసి నిలువునా వణికిపోయింది.

గోపీని కిందికి తీసుకుపోయారు భటులు. వాడేదో అరుస్తున్నాడు. చిన్నబాబు తను బజార్లో చూచిన ముష్టివెధవ తన గదిలోకి ఎందుకు వచ్చాడో అని అడుగుతున్నాడు భటుల్లో ఒకణ్ణి. వాళ్లల్లో కొత్తగా చేరిన భటుడు వాడు ముష్టివెధవ కాదనీ, చిన్నమ్మాజీ కన్నకొడుకనీ చెప్పనే చెప్పాడు.

చిన్నబాబు అలా అన్నవాడి దవడ వూడేటట్లు కొట్టాడు. చిన్నమ్మను సంగతేమిటో కనుక్కోవాలని వస్తున్నాడు చిన్నమ్మ గదిలోకి. చిన్నమ్మ భయంతో ... ... ఉంది. వస్తున్నాడు చిన్నబాబు త... ... చెప్పాలంటే



## హాసముఖి



మల్లె కాంతులు విరిసే ఆ నవ్వు
నిలిచింది నా ఎదలో స్థిరంగా
తెల్లదనానికి మారుపేరుగా
అచ్చంగా ఇలాగే ఉంటుందనుకున్నా
మర్నాడు మరో ఆదే నవ్వు ఎదురైంది
మెత్తగా, మెల్లగా, స్నేహ బంధురంగా,
నవ్వుతూనే చెప్పింది ఆమె కథ నిర్లిప్తంగా నాకు
ఏదో సుదూరావస్థంపై దృష్టి లగించిన యోగిలా
ఆ హాసరేఖ సుషుమ్నాంతర సీమల్లో మెరిసింపోక భాష్యం.
పురుషాహంకారానికి బలైన 'పునస్త్రీ'కి
నిరంతర పోరాటం తప్పదని
ఓటమిలోనూ ఆమె పెదవు రేఖ చెదురుతుందని

...రంలో పొగలు పొంచి ఉపహాసం
...లోపల దాచేసిన కాంతి
...ఆ జ్వాలా కీలాకాంతి విస్ఫోటనమని
...కాని ఎప్పుడు పొందుతుంది?
...ముక్తాయుక్తి చెప్పినా? ఎప్పుడు పర్వం?
ప్రశ్నిస్తే ఆమె వ్యాఖ్యానించే 'హాసాముఖి'
పెదవుల సుడులు నిండుకున్న భయంతో
ఆ హాసమ్ముఖిని అలాగే వదిలిపెట్టాను
ప్రశ్నలే కాని సమాధానాల్లేని అసమర్థ మేధావిని.

డాక్టర్ టి. శ్రీరామమూర్తి

జమిందారు దేవిడికి వస్తున్నారు. ఆయనకేం సమాధానం చెప్పాలి? తను ఆయనకి చేసిన వాగ్దానం? ఒక ప్రక్క తన భర్త పరిహాసిస్తున్నాడు. ఇంకో ప్రక్క జమిందారు ఉరుకులు పరుగుల మీద వస్తున్నాడు. ఒక ప్రక్క సమాధానం కోసం తలుపు బాదుతున్నాడు చిన్నబాబు. ఇంకో ప్రక్క తను చేసిన ద్రోహానికి పగతీర్చుకుందుకు వచ్చిన కొడుకు... అందరూ నలువైపు నుంచి దాడి చేస్తున్నారు... ఇక దారి లేదు... ఎగరలేదు- ఇక జారుడు మెట్లు ఎక్కలేదు-

నక్షత్రాల్ని చూస్తున్న ఆ మూడు అంతస్తుల మేడ మీద నుంచి చీకట్లో ఏదో బరువుగా కిందపడ్డట్టు ధఢీమని చప్పుడయింది. దేవిడి అంతా ఒక్కసారి ఉలిక్కిపడి లేచింది. దాసు నిర్ఘాంతపోయి, అంతస్తులుగా చేరుకుని చూసా ... ఉంది చాలా వస్తువు ... ప్రత్యక్షమైన ఆమె లోకాన్ని చేరిపోయి చూసింది.

మరునాడు దేవిడికి తిరిగి వచ్చిన జమిందారు సంగతంతా విని "అయ్యో, పాపం" అన్నాడు.

దీపావళి శుభాకాంక్షలు!

